విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

శుక్రవారం 27, సెప్టెంబరు -2024 4 పేజీలు

జాతీయ రహదారులు, రైల్వేలైన్‌లు, ప్రాజెక్టుల భూసేకరణ వేగవంతం చేయాలి : కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: జిల్లాలో ప్రాజెక్టులు, జాతీయ రహదారులు,రైల్వే లైన్స్, నిర్మాణాల కోసం చేపట్టిన భూసేకరణపనులువేగవంతంగాపూర్తి చేయాలని కలెక్టర్ ఓ.ఆనంద్ అధికారులను ఆదేశించారు. గురు వారం కలెక్టరేట్‌లోని శంకరన్ హాల్‌లో జిల్లాలో జాతీయ రహదారులు, రైల్వేలైన్‌లు,ప్రాజెక్టుల భూసేక రణపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ మాట్లా డుతూ జిల్లాలోభూసేకరణ సమస్యలు పరిష్కరించి అభివృద్ధి పనులు ముమ్మరంగాచేపట్టాలన్నారు. రైతుల నుండిసేకరించినభూములకుబిల్లులుచెల్లించాలన్నారు.రైత ులకుబిల్లులు చెల్లించిన వెంటనే భూములుఆధీనంలో కి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పెండింగు లోని భూసేకరణ ప్రతిపాదనలు వెంటనే కలెక్టరేట్‌కు పంపాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈసమా వేశంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తిక్, కందుకూరు సబ్ కలెక్టర్ పూజా,నెల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారి మలోల,కావలి రెవెన్యూ డివిజనల్ అధికారి సీనా నాయక్, భూసేకరణ స్పెషల్ కలెక్టర్ పద్మావతి, జాతీయ రహదారుల ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం.కె.చౌదరి, జిల్లా గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎస్.ఇ డి.వి.రమణ,తెలుగు గంగా ప్రాజెక్ట్ స్పెషల్ డిప్యూటీవ్ కలెక్టర్ విద్యాసాగర్, సోమశీ లప్రాజెక్ట్ ఎస్ఇరంగబాబు,జిల్లా ఉద్యానవన అధికారిసుబ్బారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమాభివృద్ధిలో ఇది ఆరంభం మాత్రమే : ఎంపీ వేమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపి స్తున్నారని నెల్లూరుపార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డిప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఉదయగిరి నియోజక వర్గం వింజమూరు మండలంలోని బుక్కా పురంలో నిర్వహించిన ఇదిమంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. గ్రామంలోని ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అధికారులతో కలిసి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వంఏర్పడిన వంద రోజుల్లోజరిగిన మంచిని వివరించారు.ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూబుక్కాపురం గ్రామంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌తో కలిసి ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయ కత్వంలో 100 రోజుల పాలన పూర్తి చేసుకున్నామన్నారు. 100 రోజుల్లో 100అభివృద్ధి, సంక్షేమకార్యక్రమాలు అమలుచేసిన ఘనత సీఎంచంద్రబాబుకే దక్కుతుందని వివరించారు.అయిదేళ్లలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోఅభివృద్ధి చేసేందుకు, స్వర్ణాంధ్ర- 2047 మిషన్‌ను సాధించేందుకు సీఎంకృషి చేస్తున్నారని అన్నారు.ఖాళీ ఖజానాతో పాలనప్రారంభించినాఎక్కడా వెనకడుగు వేయలేదని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ముందుకు సాగుతున్నారన్నారు.గత ప్రభు త్వం పంచాయతీల నిధులు వాడేస్తేమన ప్రభుత్వం కేంద్రంవిడుదల చేసిన1,452 కోట్లను పంచాయతీలకు అందిస్తోందన్నారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గారితో కలసి ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేస్తామని స్పష్టం చేశారు.ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌మాట్లాడుతూ గ్రామాల్లో అనేక సమస్యలుతన దృష్టికి వచ్చాయని,వాటన్నింటి పరిష్కారానికికృషిచేస్తున్నామన్నారు.ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజలకు ఈ వంద రోజుల పాలనలో జరిగిన మంచిని వివరించామన్నారు. అభివృద్ధి చేస్తూనే సంక్షేమానికి పెద్దపీటవేసిన చంద్రబాబుని కొనియాడారు. మరే ముఖ్యమంత్రి ఇలాంటిపాలన అందించలేరన్నారు.1వ తేదీనే పింఛను అందిస్తూఅందులోఅందరినీ భాగస్వాములను చేస్తున్నారన్నారు. అదేవిధంగా 1వ తేదీనే ఉద్యోగులకు కూడా జీతాలు అందేలాపరిపాలనసాగిస్తున్నారన్నారు. గ్రామాల్లో గుర్తించిన పనులపై అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. అంగన్‌వాడీల అభివృద్ధి, వాటిల్లో చేయాల్సిన పనులపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలుకంభంవిజయరామి రెడ్డి ,రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి,బిజెపినియోజకవర్గ ఇన్చార్జి కదిరి రంగారావు, వింజమూరు మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి, ఎంపీపీ ఇనగనూరి మోహన్ రెడ్డి, జూపల్లి రాజారావు, టీడీపీ నాయకులుకేతంరెడ్డివినోద్‌రెడ్డి నూతలపాటి జయలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు యాకసిరి భవాని, శ్రీవాణి, జనసేన మండల అధ్యక్షులు బండారు సత్యనారాయణ, బిజెపి మండల అధ్యక్షులు దేగా మధు యాదవ్, మంచాల శ్రీనివాసులు నాయుడు, యన్నం రామచంద్రారెడ్డి గురజాల వెంకటరమణయ్య నాయకులుకార్యకర్తలుమహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జిల్లాలోని తీరప్రాంతాల్లో బీచ్‌లను పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి :మంత్రి కందుల దుర్గేష్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరుజిల్లాలోని తీర ప్రాంతాల్లో ఉన్న బీచ్ లను పర్యాటకంగా అభివృద్ధిచేస్తామని రాష్ట్రపర్యాటక శాఖమంత్రి కందుల దుర్గేష్ హామీ ఇచ్చారు. తోటపల్లి గూడూరు మండలం, కొత్త కోడూరు బీచ్ వద్ద టూరిజం రిసార్ట్స్‌ను నిర్మిస్తామని పేర్కొన్నారు. వెంకటగిరి పోలేరమ్మ జాతరలో పాల్గొనేందుకు వచ్చినమంత్రి దుర్గేషు గురువారం నెల్లూరులోని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నివాసానికి విచ్చేశారు. అక్కడే సోమిరెడ్డితో కలిసి అల్పాహారం చేశారు. కొద్దిసేపు ఆయనతో మాట్లాడారు. అనంతరం మంత్రి కందుల దుర్గేష్ మీడియాతో మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో అనేక పర్యాటక ప్రదేశాలు ఉన్నాయన్నారు. గడచిన ఐదేళ్ల వైసీపి పాలనలో అవన్నీ నిర్వహణకు నోచుకోలేదన్నారు. త్వరలోనే జిల్లాలోని అన్నీ పర్యాటక ప్రాంతాలకు నూతన శోభ తీసుకొస్తామని స్పష్టం చేశారు. అలాగే సముద్ర తీర ప్రాంత పర్యాటకాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఇప్పటికే మైపాడు బీచ్ వద్ద టూరిజం రిసార్ట్స్ ఉందని తెలిపారు. అదే తరహాలో కొత్తకోడూరు బీచ్ వద్ద రిసార్ట్స్ నిర్మించి, పర్యాటకులకు ఆకర్షిస్తామన్నారు.

మాగుంట పార్వతమ్మకు పలువురి ఘన నివాళి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : మాగుంట పార్వతమ్మ పార్థివ దేహానికి మంత్రి గొట్టిపాటి ఘన నివాళి అర్పించారు. ప్రభుత్వం తరపున అధికార లాంఛనాలకు మంత్రి గొట్టిపాటి హాజరయ్యారు. పార్వతమ్మ ఎంపీగా, ఎమ్మెల్యేగా విశేషసేవలందించారు. ప్రకాశం,నెల్లూరు రాజకీయాల్లో ఆమెకు ప్రత్యేక గుర్తింపు ఉందని కొనియాడారు. ప్రజలతో మాగుంట కుటుంబానికి విడదీయలేని అనుబంధంఉందని తెలిపారు. ప్రకాశంజిల్లా అభివృద్ధిలో మాగుంట కుటుంబానికి కీలక పాత్ర ఉందని మంత్రి పేర్కొన్నారు. ఆమెకు నిర్వహించే అంత్యక్రియలు రాష్ట్ర ప్రభుత్వం తరఫున అధికారి కంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి తనను ఆదేశించారని తెలిపారు. అధికార లాంఛనాలకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున హాజరై ఆమెకు ఘనంగా నివాళి అర్పించే అవకాశం తనకు లభించిందని తెలిపారు. ఆ విధంగా ఆమె రుణం తీర్చుకునే అవకాశం వచ్చిందని రవికుమార్ అన్నారు.మాజీ కేంద్రమంత్రి పనబాకలక్ష్మి, మాజీశాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్, కరణం బలరాం,పలువురు ప్రముఖులుమాగుంట పార్వతమ్మ పార్థివదేహాన్ని చివరిసారి చూసేందుకు ప్రకాశం, నెల్లూరు జిల్లాల నుంచి భారీగా తరలివచ్చారు. మాగుంట అభిమానులు, పలువురు ప్రజా ప్రతినిధులు, మాగుంట పార్వతమ్మ

పేదలు సొంత అవసరాలకు మట్టితోలు కున్నా ఓర్చు కోలేక పోతున్న కాకాణి : సోమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : పేదలు సొంత అవసరాలకు ఊళ్లోనే మట్టి తోలు కున్నా ఓర్చుకోలేకపోతున్న కాకాణి గోవర్ధన్ రెడ్డి.నిద్ర లేచినప్పటి నుంచి గోల చేయడం తప్ప రెండో పని లేకుండా పోయింది.11 లక్షల టన్నుల మట్టిని అమ్ముకున్న దొంగ సిగ్గు, శరం లేకుండా పేదల మీదపడి ఏడుస్తున్నాడు. వెంకటాచలం మండలం ఎగువమిట్టలో ఇదిమంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఎగువమిట్ట పర్యటనకు వెళుతూ మార్గమధ్యలో ఇస్క పాళెం కాలువ, సింగారెడ్డి డ్రైన్దుస్థితిపై ఆవే దన వ్యక్తం చేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు కుంచె శ్రీని వాసులు యాదవ్, జనసేన నియోజకవర్గ ఇన్ చార్జి బొబ్బేపలి సురేష్నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఎగువమిట్టకు రాగానే మొదట గుర్తుకు వచ్చేది ముక్కు కోటేశ్వరరావే వైసీపీ ఐదేళ్ల పాలనలో కాకాణికి క్యాష్ కలెక్షన్లు తప్ప ప్రజా సమస్యలు పట్టలేదు సింగారెడ్డి డ్రెయిన్ చూస్తే పూడిక తీసి ఎన్నేళ్లయిందో ఇస్కపాళెం కాలువదీ అదే దుస్థితికాలువల్లో ఒక్క పార మట్టి తీయకుండా 150 కోట్లు దోచు కోవడంతో ఇరిగేషన్ వ్యవస్థ రూపురేఖలు కోల్పోయింది. పూడికలతో నిండిపోయిన కాలు వలకు మళ్లీ కొత్తరూపు తెస్తాంవెంకటాచలంలో పేదలు తమ ఇళ్ల బేస్మెంట్లకు మట్టి తోలుకుంటుంటే కాకాణి కాకిలా గోల చేస్తున్నాడు. ఒక్క ట్రక్కుమట్టికూడాదుర్వినియోగం కాకుండా అసలైన పేదలకు తోలుకుంటుంట ేఓర్వలేకపోతున్నాడ స్మశా నానికి మట్టితోలు కోవాలంటే కాకాణి గోవర్ధన్ రెడ్డి పర్మిషన్ తీసుకోవాలా కను పూరు చెరువు, సర్వేపల్లి రిజర్వాయర్ల నుంచి 11లక్షల టన్నుల మట్టిని రైతుల పేరుతో లేఅవుట్లకు అమ్ముకున్న పెద్దమనిషి కాకాణి అన్నారు. నెల్లూరుచుట్టుపక్కలలేఅవుట్లన్నింటిని కాకాణి అమ్మిన మట్టితోనే ఫిల్లింగే చేశారు.సూరాయపాళెం, విరువూరు ఇసుక రీచ్‌ల నుంచి కాకాణి చేసిన దోపిడీకి హద్దే లేదు. సిగ్గశరం లేకుండామట్టి,ఇసుక అమ్ముకున ఈరోజుపేదలు సొంత అవసరాలకు తోలుకుంటుంటే గావు కేకలుపెడుతున్నాడు. అధికారం పోయిన రోజు నుంచి కాకాణికి నిద్ర కరువైంది నిద్రరావడానికి గొంతులో ఏమైనా వేసుకోవాలి గానీపేదలపై పడి ఏడిస్తే ఎలారాత్రింబవళ్లు నిద్రమేలుకుని చేయడమే తెలుసు. పొలంపిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వంవ్యవసాయ రంగంలో తెస్తున్న మార్పులను వివరించారు.

మాగుంట పార్వతమ్మకు పలువురి ఘన నివాళి

(మొదటి పేజీ తరువాయి)

పార్థివదేహానికి నివాళులర్పించారు.మధ్యాహ్నం మూడు గంటలకు నెల్లూరు నగరంలోని మాగుంట లేఅవుట్ నుంచి పార్వతమ్మ పోలీసు లాంఛనాలతో పార్వతమ్మ అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాగుంట కుటుంబ సభ్యులతో పాటు పలువురు శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులు, మాజీ పార్లమెంటు, శాసనసభ సభ్యులు శాసనమండలి సభ్యులు, నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు చెందిన అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పలువురు ప్రముఖులు పాల్గొని ఆమెకు అంతిమ వీడ్కోలు పలికారు.

వ్యాసరచన పోటీ విజేతలకు బహుమానాలు

ఉదయగిరి-విశాలాంధ్ర : స్థానిక అల్తుర్రామిరెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాల జూనియర్ కళాశాలలో జమాతే ఇస్లామి హింద్ ఉదయగిరి శాఖ మహిళా విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించినారు జమాతే ఇస్లామి హింద్ విభాగం ఆధ్వర్యంలో నెలపాటు జరిగిన" నైతికతే నిజమైన స్వేచ్ఛ "ఉద్యమంలో భాగంగా "స్వేచ్ఛ పేరుతో మోసపోవద్దు " అనే నినాదంతో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అందులో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీల్లో విజేత అయిన వారికి బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డాక్టర్ అఖిల్ పీడియాట్రీషియన్ హాజరైనారు. జమాతే ఇస్లామీ హింద్ నెల్లూరు జిల్లా అధ్యక్షులు ఇస్మాయిల్, స్థానిక మహిళా విభాగ అధ్యక్షురాలు ఆసియా, కార్యక్రమా నిర్వాహకురాలు అల్సానియా, ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

పాఠశాలల ఆకస్మిక తనిఖీచేసిన ఎంఈఓ

విశాలాంధ్ర-ఉదయగిరి : మండల పరిధిలోని కృష్ణం రాజు పల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (మెయిన్), జిల్లా ఉన్నత పాఠశాలలు ఆర్లపడియ మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలను స్థానిక మండల విద్యాధికారి షేక్ మస్తాన్ వలి గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ కృష్ణంపల్లి మెయిన్ పాఠశాల లో తెలుగు విషయాలను విద్యార్థులచే పదాలు చదివించుట, డిక్టేషన్, పద్య భాగము లో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తూ విద్యార్థుల సామర్థ్యాలు వారి తరగతి స్థాయి కంటే తక్కువగా ఉన్నవని సరళ పదాలు, ఒత్తు పదాలు, పద్యాలను ధారాళంగా చదువుట యందు విద్యార్థుల సామర్థ్యాలు మెరుగుపడే విధంగా బోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.జిల్లా ఉన్నత పాఠశాల కృష్ణం పల్లిలో సాంఘిక శాస్త్ర విషయంలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి విద్యార్థుల సామర్థ్యాలు బాగున్నవని, పాఠశాల మౌలిక వసతుల పురోగతి పనులను పరిశీలిస్తూ ఆరో ప్లాంట్ త్వరితగతిన రిపేర్ చేయించి విద్యార్థులకు అందుబాటులో తేవాలని ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయులకు సూచించారు . ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

దశదినకర్మకు హాజరైన బుర్ర, మధుసూదన్ యాదవ్

విశాలాంధ్ర-ఓలేటివారిపాలెం :అమ్మపాలెం గ్రామంలో వరికూటి కొండారెడ్డి దశదినకర్మ గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎమ్మెల్సీ తుమాటి. మాధవరావు, కందుకూరు మాజీ శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి కందుకూరు వైఎస్ఆర్సిపి ఇన్చార్జి బుర్ర మధుసూదన్ యాదవ్ కొండారెడ్డి చిత్రపటాని పూలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో వైసిపి మండల పార్టీ అధ్యక్షుడుపరిటాల వీరస్వామి ఇంటూరి హరిబాబు అనుమోలు లక్ష్మీనరసింహం అను మో లు వెంకటేశ్వర్లు అమ్మపాలెం సర్పంచి చెన్నై బోయిన ఓబుల కొండయ్య బాపతు మాలకొండ రెడ్డి గుత్త గోపి పరిటాల సింగయ్య కట్టా హనుమంతరావు కాకు వెంకటస్వామి జడ్పిటిసి చింతలపూడి రవీంద్ర యాళ్ల కిషోర్ రెడ్డి నాగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు నూతన ప్రభుత్వం కష్టాలు తీరుతాయన్న నమ్మకం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : గత ప్రభుత్వ నిర్లక్ష్యం వలన రాష్ట్ర ప్రభుత్వ శాఖలలోపని చేసేలక్షలాదిమంది ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందనిఏపీజెఎసిఅమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యో గుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లం సురేష్బాబులు తెలియజేశారు. గురువారం నెల్లూరులోని రైల్వే ఫీడర్స్ రోడ్డు వెటర్నరీ పాలి క్లినిక్ ఆవరణంలోని సమావేశ మందిరంలో ఏపీ జేఏసీ అమరావతి అనుబంధంగా ఉన్న కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాస్థాయి సమావేశం జరిగింది. అసోసియేషన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏ మహిధర్ బాబు, ఎస్ విజయకుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి బొప్పరాజు అతిథిగాహాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతభత్యాలు పెంపుదల,జీతల్లోవ్యత్యాసాలు,ప్రభుత్వపథకాలునిలిపివేత, కనీస వైద్య సదుపాయాలు లేకపోవడంలాంటిఅనేకఅంశాలు గత ప్రభుత్వ హయంలో అనేక సందర్భాల్లో ఏపీ జేఏసీ అమరావతిపక్షాన తీసుకువెళ్ళినా పట్టించుకోకుండా,పూర్తిగా నిర్లక్ష్యంవహించారని తద్వారా రాష్ట్రంలోని లక్షలాది మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులతోసహా తీవ్రంగా నష్టపోయారుఅని తెలిపారు.అందులోప్రధానంగా.11వ పిఆర్సి కమిటీ అధికారులతో కూడిన సీఎస్ కమిటీ ఇద్దరు ఆమోదించి 30% వేతనాలు పెంచాలని సూచించగా అందుకు నిరాకరించిన ప్రభుత్వం కేవలం 23% మాత్రమే వేతనం పెంచగా,ఏడుశాతంకొల్పోయినందున ఔట్సోర్సింగ్ ఉద్యోగులు 2022 జనవరి నుండి ఇప్పటివరకు వేల రూపాయల నష్టపోవాల్సి వచ్చిందన్నారు. పి ఆర్ సి కమిటీ సూచించిన మేరకు వేతనం పెంచి ఉంటే ఔట్సోర్సింగ్ ఉద్యోగులు కొంతమేర లబ్దిపొంది ఉండేవారని తెలియజేశారు. ఎక్కువ సమయం కష్టపడుతూ, అతి తక్కువ వేతనాలు పొందుతున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వం వీలైనంత త్వరగా జీత భత్యాలు పెంచి వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. 2014-19 నాటి తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల కుటుంబ సభ్యులకే కాకుండాఔట్ ఉద్యోగులందరికీ కూడాఅన్ని ప్రభుత్వ పథకాలు వర్తించేవి. కానీ,గత ప్రభుత్వ హయంలో ప్రభుత్వపథకాలన్నిటిని ఔట్ సోర్సింగ్ ఉద్యోగి కోల్పోవడమే కాకుండా, వారితోపాటువారిపైఆధారపడి ఉన్న వారి కుటుంబ సభ్యులు కూడా ప్రభుత్వ పథకాలు రద్దు చేసినందున ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయారని తెలియజేశారు. కొన్ని ప్రధానమైన శాఖల్లో పని చేస్తున్న స్కిల్డ్, సెమి స్కిల్డ్, అన్ స్కిల్డ్ తరగతుల్లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జీతాల్లో వ్యత్యాసాలు ఉన్నాయని అనేక సార్లు గత ప్రభుత్వ హయంలో వివరించినా ఎలాంటి న్యాయం జరుగక వాళ్ళు అనేక ఉద్యమాలు రాష్ట్ర స్థాయిలో చేశారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం, పట్టించుకోని కారణంగా రాష్ట్రంలోని లక్షలాది మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగులు తీవ్రంగా నష్టపోయారని, నూతన కూటమి ప్రభుత్వంపై ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఆశ పెట్టుకుని ఉన్నారని, పరిష్కరించి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

విడవలూరు తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఓ కుటుంబం ఆత్మహత్య ప్రయత్నం

విశాలాంధ్ర - విడవ లూరు : విడవలూరు తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఓ కుటుంబం ఆత్మహత్య ప్రయత్నం చేసింది వివరాల్లోకి వెళితే నిమ్మల నాగార్జున యాదవ్ కుటుంబం బ్రతుకుతెరువు కోసం బుచ్చి రెడ్డిపాలెం లో ఓ చిన్న మొబైల్ షాప్ నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాడు. నిమ్మల నాగార్జున భార్య ముగ్గురు పిల్లలు తో వచ్చిమండల తహసీల్దారిని కలిసి మా తాతగారైన మడియాల బలరామయ్య కాంతమ్మ ల సంతానం నిమ్మల ఉమాకు వారసత్వంగా వచ్చిన ఆస్తినినికుదోల లక్ష్మయ్య కు కౌలుకు సౌక చర్ల గ్రామంలో సర్వే నంబర్ 185-%దీ% గల4.32 సెంట్ల పొలమునుఇస్తే ఆ ఫొలమునకు సంబంధించి దొంగ డాక్యు మెంట్లు దొంగ ఆడంగులు సృష్టించి ఆ పొలమును వేరే వారికి అమ్మ చూపాడని మేము దాన్ని ఆపి విడవలూరు మండల తహసిల్దార్ కి తెలియజేశామని రెవెన్యూ కోర్టు కూడా వెళ్ళామని ఆర్డీవో నికొ దొల లక్ష్మయ్య కు సంబంధించిన డాక్యుమెంట్లన్నీ ఫేక్ అని గ్రహించిమండల తహసిల్దార్ విచారించి నిజమైన డాక్యుమెంట్లు కలిగిన వారికి భూమి అప్పజెప్పాలని రాతపూర్వకంగా తెలియజేశాడని ఆ విషయమైమండల తాసిల్దార్ని కలవగా కోర్టులో ఉన్నందున మేమేం చేయ లేమని అంటున్నారని మా తల్లి ఆరోగ్యం సరిగా లేక కిమ్స్ హాస్పిటల్ లో అడ్మిట్ చేసుకుని ఉన్నామన్నారు. మా తల్లి డయాలసిస్ పేషెంట్ అని అయినా అధికారులు కనికరం లేదన్నారు. అందుకే నేను నా కుటుంబంతో కలిసి పెట్రోల్ పోసుకుని దహనం చేసుకోవాలని నిర్ణయించుకున్నామన్నారు. దయచేసి స్థానిక ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి జిల్లా కలెక్టర్ ఆనంద్ మా మీద దయ చూపి అవినీతికి పాల్పడుతున్న వారికి సహాయపడుతున్న అధికారులపై గట్టి చర్యలు తీసుకుని మాకు న్యాయం చేయాలని లేని పక్షంలో మా కుటుంబమంతా మండల కేంద్రం వద్ద నిరాహార దీక్ష చేస్తామని ప్రాణ త్యాగానికైనా సిద్ధమని ఆవేదన వ్యక్తం చేశాడు.

ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన ట్రైకార్ మెంబర్

విశాలాంధ్ర-కావలి: ఎపి ట్రైకార్ మెంబర్ గా కావలి నియోజకవర్గం నుండి నియమితులైన తిరువీధి అనురాధ బుధవారం కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసింది. తనకు పదవి రావడానికి సహకరించిన ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి కి ధన్యవాదాలు తెలిపింది.

పౌష్టికాహారంతో ఆరోగ్యం

విశాలాంధ్ర-ముత్తుకూరు : ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉండే అవకాశాలు ఉంటాయని ఐసిడిఎస్ సూపర్వైజర్ అమ్మనమ్మ తెలిపారు. గురువారం పోషకాహార మహోత్సవాల కార్యక్రమం మండల కేంద్రంలోని పాత దళితవాడ అంగన్వాడీ కేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడం వల్ల ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా పెరగడమే కాకుండా వారి ఆయుష్ కూడా పెరిగే అవకాశాలు ఉంటాయని ఆమె తెలిపారు. గర్భవతుల సంరక్షణ ఎలా ఉండాలి, ఆరు నెలల నిండిన తరువాత పిల్లలకు ఇవ్వాల్సిన ఆహారం మోతాదులు ఏమిటి ఎంత, మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు ఇవ్వాల్సిన అదనపు ఆహారం ఏమిటి, కిషోర్ బాలికలకు ఇవ్వాల్సిన ఆహారం ఏమిటి, హెచ్.వి శాతం అంటే ఏమిటి అది ఎంత ఉండాలి అన్న విషయాలను కూడా ఆమె గర్భవతులకు బాలింతలకు పిల్లల తల్లిదండ్రులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూలు టీచర్ మధురిమ, ఏఎన్ఎం రమాదేవి, అంగన్వాడి వర్కర్లు రాజేశ్వరి, సుగుణమ్మ, హెల్పర్ శేషమ్మ, వర్కర్ జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో అసమానతలు పోవాలి గుర్రం జాషువా బోయి భీమన్న

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్ : ఆనాటి సమాజంలో ఉన్న కులతత్వం మూఢనమ్మకాలు బాల్య వివాహాలు అంటరానితనం మొదలగు విషయాలను గుర్రం జాషువా బోయి భీమన్న తన కలాలలోని దిక్కారస్వరంతో ఆనాటి సమాజానికి సమరసత గురించి సంకేతమిచ్చినారని కృష్ణమూర్తి తెలిపారు. నెల్లూరు మున్సిపల్ హై స్కూలు దర్గా మిట్ట పాఠశాలలో కార్యదర్శి గోళ్ళ కేశవులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గుర్రం జాషువా బోయి భీమన్న సమ సమాజ స్థాపన కోసం అనేక గ్రంథాలు కవితలు పద్యాలు రచించారని అవి నేటికీ మంచి ఆదరణ పొందాయని సమాజంలోని లోటుపోట్లను ఎత్తు చూపుతూ వారు ప్రతి అంశాన్ని గురించి ఒక రచన చేశారని బడుగు బలహీన వర్గాలు సమాజంలో బతకాలంటే చదివే మార్గమని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా చదువుకోవాలని బోయి భీమన్న తన పాలేరు నాటకంలో తెలియజేసినాడు అదేవిధంగా గబ్బిలంలో గుర్రం జాషువా సమాజంలో పడుతున్న దళితుల ఆవేదనను కల్పిత కథతో సమాజానికి తెలియజేసినారని అన్నారు. కార్యదర్శి కోళ్ళ కేశవులు మాట్లాడుతూ అసలు సమాజంలో అంటరాని తనంఎందుకు ఏర్పడ్డాయి వాటిని అధిగమించాలంటే సమాజంలో యువత చేయవలసిన సమాన త్వంలోనే ఏకత్వం ఏకత్వమేనన్నారు.ఈ కార్యక్రమ అనంతరం వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వేదిక సభ్యులు కృష్ణమూర్తి, కార్యదర్శి కేశవులు, ప్రధానోపాధ్యాయులు గౌసియా బేగం. సుజాత. రఘు రామరెడ్డి, బషీర్, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

VASTU HOUSING FINANCE

వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్
యూనిట్ 203 & 204, 2 వ అంతస్తు, "ఎ" వింగ్, నవభారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్, సేవ్రి (వెస్ట్), ముంబై 400015. మహారాష్ట్ర.
సిఐఎన్ నం. : యు65922ఎంహెచ్2005పిఎల్సి272501

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీ కన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్టు చట్టం -2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) నిబంధనలు-2002 నిబంధన 9తో చదివే సెక్షన్ 13(12) కింద అతనికి సంక్రమించిన అధికారాలను ఉపయోగించి వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ అధీకృత అధికారిగా ఈ దిగువ సంతకందారు ఈ కింద పేర్కొన్న రుణగ్రహీతలకు సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోగా సంబంధిత నోటీసులో పేర్కొన్న బకాయిలను తిరిగి చెల్లించవలసిందిగా ఈ కింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. రుణగ్రహీతలు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున పైన పేర్కొన్న చట్ట నిబంధనల్లో నిబంధనల 9తో చదివే సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారు ఈ కింద వివరించిన షెడ్యూల్ ఆస్తిని స్వాధీనం చేసుకోవడమైనది. ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నెరపరాదని,ఈ ఆస్తితో ఏ ఒప్పందాలైనా ఈ కింద పేర్కొన్న మొత్తం బకాయి మరియు దానిపై వడ్డీ, వ్యయాలు మొదలైనవాటి కొరకు వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ బ్రాంచ్ వార్జికి లోబడి వుందునని ప్రత్యేకించి రుణగ్రహీత , హామీదారు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

వ. నం.	రుణగ్రహీత, సహ-రుణగ్రహీత పేరు మరియు లోన్ ఎక్కౌంట్ నం.	డిమాండ్ నోటీసు తేదీ మొత్తం బకాయి	ఆస్తి యొక్క వివరాలు	స్వాధీనత రకం & తేదీ
1	దంతం మాలకొండయ్య, దంతం కాంతమ్మ LP000000086759	17-జనవరి-23 **05- జనవరి-23 నాటికి రూ.785831**	కలిగిరి మండలం, తెల్లపాడు గ్రామం, ఎస్.నం.557, తెల్లపాడు గ్రామ పంచాయతీ, అసెస్మెంట్ నం.117, ఎస్పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-524224	భౌతిక స్వాధీనత స్వాధీనత తేదీ: 21-09-2024

తేదీ: 27.09.2024
ప్రదేశము: నెల్లూరు

అధీకృత అధికారి
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

ఆదివారంజీతెలుగులో! సరిగమప సీజన్16 ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్ గ్రాండ్ లాంచ్

విశాలాంధ్ర -నెల్లూరు : జీతెలుగు ఆవిర్భావం నుంచి విలక్షణమైన ఫిక్షన్, నాన్ ఫిక్షన్ షోలు, సూపర్ హిట్ సినిమాలతో ప్రేక్షకులకు అంతు లేని వినోదం అందించేందుకు నిరంతరం కృషి చేస్తోంది. వినోదాల పరంపరను కొనసాగిస్తూ జీ తెలుగు పాపులర్ షోసరిగమప సరికొత్త సీజన్తో వచ్చేస్తోంది. మట్టిలోని మాణిక్యాలను వెలికితీస్తూ అత్యంతప్రేక్షకాదరణతో విజయవంతంగా15 సీజన్లు పూర్తిచేసుకున్న జీ తెలుగు సరిగమప తన తదుపరి సీజన్ను ఘనంగా ప్రారంభిస్తోంది. సరిగమప సీజన్ -16 ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్ సెప్టెంబర్ 29న, సాఎ 6:00 ప్రారంభం, అక్టోబర్ 6 నుండి ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు మీ జీ తెలుగులో మాత్రమే! తెలుగు రాష్ట్రాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులైన గాయకులకు ప్రోత్సహించే లక్ష్యంతో డ్యాన్సింగ్, సింగింగ్ షోలతో మట్టిలో మాణిక్యాలను గుర్తిస్తోంది జీ తెలుగు. ఇందులో భాగంగానే విజయవంతంగా 15 సీజన్లు పూర్తి చేసుకున్న సింగింగ్ షో 'స రి గ మ ప' కొత్త సీజన్ ప్రారంభం కానుంది. ఈ సీజన్లో గాయనీ గాయకులు విలేజ్ వోకల్స్, సిటీ క్లాసిక్స్, మెట్రో మెలోడీస్ అనే మూడు జట్లుగా పోటీపడతారు. ఈ జట్లకు మెంటర్లుగా రేవంత్,రమ్యబెహరా,అనుదీప్ దేవ్ నాయకత్వం వహిస్తారు. ఈ సీజన్ కు ఎనర్జిటిక్ యాంకర్ శ్రీముఖి వ్యాఖ్యాతగావ్యవహరిస్తుండగా, సంగీత దర్శకుడు కోటి, ప్రముఖగాయని ఎస్పీ శైలజ, పాటల రచయిత కాసర్ల శ్యామ్ న్యాయనిర్ణేతలుగావ్యవహరించనున్నారు. జీ తెలుగు చీఫ్ కంటెంట్ ఆఫీసర్ అనురాధ గూడూరుమాట్లాడుతూ,"యువ, అసాధారణ ప్రతిభావంతులకు ఎల్లప్పుడూ లాంచ్ ప్యాడ్గా ఉన్న జీ తెలుగు సరిగమప సీజన్ 16 ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది. ఈ సీజన్లో సింగింగ్ యూత్ ఐకాన్ కోసం పోటీ జరుగుతుంది. ప్రతి సీజన్మాదిరిగానే ఈ సీజన్లోనూ ప్రతిభావంతులైనగాయనీ గాయకులను ప్రోత్సహిం చడమే మా లక్ష్యం. ఇప్పటికే మనం చూసిన ఎనర్జీ, ప్యాషన్, టాలెంట్ చెప్పుకో దగ్గవి. తమ కలలను నిజం చేసుకోవడమే కాకుండా లక్షలాది మందికి స్ఫూర్తినిచ్చే ఓ వేదికను అందించడమే మా ఉద్దేశం. ఈ సీజన్ ప్రేక్షకులను ఎంతగానోఆకట్టుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.

రైతులకు మొక్కలు పంపిణీ చేసిన పొగాకు వేలం నిర్వహణధికారి

విశాలాంధ్ర -మర్రిపాడు :మండలంలోని డీసీ పల్లి పొగాకు బోర్డు పరిదిలోని తురకపల్లిలో గురువారం స్వచ్ఛతా హై సేవా 2024 భాగంగా "ఏక్ పేడ్ - మా కే నామ్ "కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమంలో డీసీపల్లి పొగాకు బోర్డు వేలం నిర్వాహణ అధికారి జీ.రాజ శేఖర్, దుత్తలూరు మండల రెవెన్యు అధికారి నాగరాజు, రైతు నాయకులు ,పొగాకు బోర్డు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్బంగా రైతులకు నేరేడు, తెల్ల మద్ది,టేకు,ఎర్ర చందనం వంటి మొక్కలను ఉచితంగా అందచేసి, తురకపల్లి గ్రామం లో మొక్కలు నాటించారు. ఈ కార్యక్రమం లో బోర్డు సిబ్బంది, రైతులు, పాల్గొన్నారు.

విద్యార్థులలో దేశభక్తి నింపేలా వీర్ గాథ 4.0

విశాలాంధ్ర - కొండాపురం : కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ, కేంద్ర విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో వీర్ గాథ 4.0 పోటీలు నిర్వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో ఈ పోటీలు నిర్వహించనున్నారు. 3వ తరగతి నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొని తమ ప్రతిభను చాటవచ్చు. పద్యం, వ్యాసం, చిత్రలేఖనం, పెయింటింగ్, మల్టీమీడియా ప్రజెంటేషన్ అంశాలలో పోటీలు ఉంటాయి. దేశం కోసం అత్యున్నత త్యాగం చేసి గ్యాలంట్రీ అవార్డు తీసుకున్న విజేతల రోల్ మోడల్ జీవితం నుంచి నేర్చుకున్న విలువలు, ఝాన్సీ లక్ష్మీ బాయి కలలోకి వచ్చి దేశానికి సేవ చేయాలని కోరితే ఏం చేస్తారు, 1857 సిపాయిలు తిరుగు బాటులో తాను ఆదర్శంగా తీసుకున్న స్వాతంత్ర్య సమరయోధుడి జీవిత కథ తనను ఎలా ప్రభావితం చేసింది, స్వాతంత్ర్య పోరాటంలో గిరిజనుల తిరుగుబాటు పాత్ర అంశాలను ఎంచుకొని వివరించవచ్చు. 3-5, 6-8, 9-10, 11-12 తరగతుల 4 విభాగాల్లో పోటీలను పాఠశాల స్థాయిలో నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనపరిచిన నాలుగు ఎంట్రీలను ఆన్లైన్లో అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. అక్టోబర్ 6లోపు పాఠశాల స్థాయిలో పోటీలు నిర్వహించాలి. విద్యార్థులలో దేశభక్తిని పెంపొందించడం, జాతీయస్థాయిలో తమ ప్రతిభను చాటేందుకు ఈ పోటీలు ఒక చక్కని వేదికని సీనియర్ గణిత ఉపాధ్యాయులు చల్లా చంద్రశేఖర్ రెడ్డి తెలియజేస్తున్నారు.

దాతల సహకారంతో వరద బాధితుల పిల్లలకు నోట్ బుక్స్ వితరణ చేసిన ఆటోడ్రైవర్

విశాలాంధ్ర-కావలి:సంయుక్త సేవా సంస్థ ద్వారా ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆటోడ్రైవర్ సురేంద్ర ఆధ్వర్యంలో దాతలు నేలపాటి.వెంకట రమేష్ సహకారంతో విజయవాడ ముంపు ప్రాంతాలైన అజిత్ సింగ్ నగర్లోని ఎమ్.కె. బి.ఎమ్.సి ఎలిమెంటరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో 300 మంది విద్యార్థులకు, అలాగే మరో ముంపు ప్రాంతమైన నేతాజీ సుభాష్ చంద్రబోస్ నగర్, కండ్రికలోని ఎస్.బి.వి. ఎస్.ఆర్.ఎమ్.సి ఎలిమెంటరీ హై స్కూల్లో 400 మంది విద్యార్థులకు నోట్ బుక్స్, గ్రాఫ్ నోట్ బుక్స్ వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆటోడ్రైవర్ సురేంద్ర, పాఠశాలల ప్రధానో పాధ్యాయులు ఇమామ్,హనుమంత రావు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆటోడ్రైవర్ సురేంద్ర మాట్లాడుతూ తమ సంస్థ సభ్యులు నేలపాటి.వెంకట రమేష్ సహకారంతో 700 మంది విద్యార్థులకు నోట్ బుక్స్ ఇచ్చే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. విజయవాడ వరద బాధితులకు సేవలందించడం ఇది 5వసారి అని తెలిపారు. ఈ 5 సార్లు వరద బాధితులకు సేవలందించడం కోసం సహాయం అందజేసిన దాతలందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు.

కాలుష్యాన్ని నివారించి ప్రకృతిని కాపాడుకోవాలి : కొణతం భాస్కర్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : కాలుష్యాన్నినివారించి,ప్రకృతిని కాపాడవలసిన బాధ్యత యువతియువకులు, విద్యార్థులపై ఉందని జిజిహెచ్అసోసియేటెడ్ ప్రొఫెసర్ డాక్టర్ కొణతం భాస్కర్ అన్నారు. గురువారం, నెహ్రూయువకేంద్ర ఆధ్వర్యంలో కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీహెల్త్ కేర్ ప్రొవైడర్స్వెల్ఫేర్ అసోసియేషన్, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో వేదాయపాలెం, చైతన్యపురి కాలనీలోని సుస్మిత నర్సింగ్ కాలేజీ విద్యార్థులతో స్వచ్ఛత హిసేవర్యాలీ నిర్వహించారు. స్వచ్ఛత, ప్రకృతి పరిరక్షణపై ప్రచారం చేసివిద్యార్థులర్యాలీని ఆయన ప్రారంభించిమాట్లాడుతూ ప్రకృతిని పరిరక్షించేందుకుప్రతి ఒక్కరు ప్రతినపూనాలన్నారు. మన చుట్టూ ఉన్న ప్రాంతాలు పరిశుభ్రతగా ఉండి కాలుష్యం నిరోధించ గలిగితే చాలావరకు జబ్బులను తగ్గించ వచ్చుఅన్నారు. మనఇంటినిఎలాపరిశుభ్రంగా ఉంచుతామో అలానేమన రోడ్లను పరిసరప్రాంతాలను కూడాపరిశుభ్రంగాఉంచేందుకు విద్యార్థులు, యువతలో చైతన్య కలిగించాలన్నారు. మనం వేసేచెత్తమనకేకాకఇతరులకుకూడాఅనారోగ్యాన్నికలిగిస్తున్నవిషయాన్ని ప్రతిఒక్కరుగుర్తుంచుకోవాలన్నారు. యూత్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎ.మహేంద్రరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం చెత్తకుండీ లోనే చెత్తను వేయాలని ఆయన కోరారు. ప్రస్తుతం వస్తున్న రోగాలకు కాలుష్యం ముఖ్య కారణమైన సంగతి ప్రతి ఒక్కరుతెలుసుకోవాలన్నారు. స్వచ్ఛమైనజిల్లానుతయారుచేసేందుకుప్రతిఒక్కరూకృషిచేయాలన్నారు. అందరూ స్వచ్ఛత హి సేవ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం వీధుల పరిసరాల్లోని ప్లాస్టిక్ కవర్లు, చెత్తను, కాగితాలను పెద్ద సంచులకి సేకరించిడస్ట్ బిన్లోవేశారు. ఈకార్యక్రమంలో జిల్లాపి. హెచ్.పి గౌరవాధ్యక్షులు అనుముల జయప్రకాష్, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ షేక్ రసూల్, పి. హెచ్.పి నాయకులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, మహబూబ్బాషా, బి.శంకర్రావు, ఎస్.సుధాకర్ సింగ్, నర్సింగ్ కాలేజీ వార్డెన్ చాందినిఎన్వైకే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జాలిరెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు :అనారోగ్యానికిగురైనవైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్రగౌరవ అధ్యక్షులు కేశవరపు జాలిరెడ్డిని కరేడు లోని ఆయన నివాసానికి వెళ్ళివైయస్సార్ టీచర్స్ విభాగం రాష్ట్రఅధ్యక్షులు ఎమ్మెల్సీ పర్వతరెడ్డిచంద్రశేఖర్ రెడ్డిపరామర్శించారు. ఈ సందర్భంగా జాలిరెడ్డి యోగక్షేమాలను గురించి అడిగి తెలుసుకున్నారు. జాలిరెడ్డి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

బాణాసంచా బాధితులకు కిరణ్ రెడ్డి సహాయం

విశాలాంధ్ర-మనబోలు: మను బోలు బిసి కాలనిలో వెలసిన వినాయక దేవాలయం వద్ద గణేష్ విగ్రహం నిమజ్జనం సందర్భంగా జరిగిన బాణా సంచా పేలుళ్ళ లో తీవ్రంగా గాయపడిన బాధితులకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి లక్ష రూపాయలను అందజేశారు. బుధవారం సాయంత్రం ఆయన బీసీ కాలనీలో బాధితుల కుటుంబాలకు వెళ్లి బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవంతుని కార్యక్రమానికి వెళ్ళిన భక్తులకు గాయపడిన తీవ్ర విచారకరమని అన్నారు. గాయపడిన బాధితులు దేవుడు త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. తీవ్రంగా గాయపడిన కాంద్రాతి గిరీష్, కాంద్రతి శంకరయ్య, మెమోడి లోకేష్ ,కావేటి పెంచలయ్య లకు ఒక్కొక్కరికి రూ.20 వేలు చొప్పున అందజేశారు. మిగిలిన రూ.20 వేలను కాలనిలోని యువతకు అందజేసి బాధితులను అదుకోవాలన్నారు. ఈ సందర్భంగా బిసి కాలనీ యువత భాదితులకు కిరణ్ కుమార్ రెడ్డి సొంత నిధులు అందించడంతో అభినందించారు.

వంద రోజుల్లో అభివృద్ధి సంక్షేమం

విశాలాంధ్ర-ముత్తుకూరు : ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పాటై నా వంద రోజుల్లోనే అభివృద్ధి, సంక్షేమాన్ని రాష్ట్రంలో చేపట్టడం జరిగిందని పైనాపురం సర్పంచ్ కావలి విజయ్ కుమార్ తెలిపారు. గురువారం పైనాపురం పంచాయతీలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ అందజేసిన కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పట్టపు శోభన్, పంచాయతీ కార్యదర్శి పవన్, ఏపిఎం పెంచల బాబు, వెలుగు యానిమేటర్లు పాల్గొన్నారు.

పర్యాటక మంత్రిని కలిసిన బోగోలు జనసైనికులు

విశాలాంధ్ర-బిట్రగుంట : కావలి నియో జకవర్గం జనసేనపార్టీ కార్యాలయానికి పర్యాటక, సినిమా ఆటోగ్రఫీశాఖా మంత్రి కందులదుర్గేష్ గురువారం విచ్చేశారు. ఈ సందర్భంగా జనసేన బోగోలు మండలశాఖ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు తరువాత రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిపథకాలు, జనసైనికుల భాగస్వామ్యం తదితర అంశాలపై ఆయనతో చర్చించారు. ఈ కార్యక్రమంలో కావలి నియోజకవర్గం ఇంచార్జి అళహరిసుధాకర్, బోగోలుమండల ప్రధానకార్యదర్శి గంగపట్ల సురేష్ కుమార్, మండలం కార్యదర్శి శ్రీను, జువ్వల దిన్నెఇంఛార్జి శివ, తదితరులు పాల్గొన్నారు.

క్రిస్టియన్ జాయింట్యాక్షన్ కమిటీ వరద బాధితులకు చేయూత

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: ఇటీవలవిజయవాడలో సంభవించిన వరదలలో నష్టపోయిన వైయస్సార్ కాలని, కండ్రిగ, సింగ్ నగర్, వాంబేకాలని, అంబాపురం ప్రాంతనివాసులకు నెల్లూరుజిల్లా క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు విజయవాడ స్థానికచర్చి పాస్టర్స్తో కలసి బియ్యం, నిత్యావసర సరుకులను అందించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరుజిల్లా క్రిస్టియన్ జేఏసీ నాయకులు డేవిడ్ దయసాగర్, ఉరందూరు సురేంద్ర బాబు, రెవరెండ్ డాక్టర్ రాజశేఖర్ దాసరి, సందీప్ ప్రిన్స్, ప్రేమ్ కుమార్,ఆనంద్ పాల్,పీటర్ పాల్,వేదాంత్,బ్రదర్ భరత్, బ్రదర్ మురళితదితరులు పాల్గొన్నారు.

అజీజ్కు వెల్లువెత్తిన శుభాకాంక్షలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ నివాసం కోలాహలంగా మారింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్గా నియమితులైన సందర్భంగాజిల్లా టిడిపి నేతలు,అధికారులు, అభిమానులు,అబ్దుల్ అజీజ్కు ఆయన నివాసంలో శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి నేతలు కోటంరెడ్డి గిరిధర్రెడ్డి,మాలేపాటి సుబ్బానాయుడు,మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఈడీ హైఫా,మైనారిటీ వెల్ఫేర్ అధికారిశ్రీనివాసులుఅబ్దుల్ అజీజ్ను శాలువా పుష్పగుచ్ఛంతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

మాగుంట పార్వతమ్మ మృతి బాధాకరం-చేవూరు

విశాలాంధ్ర బ్యూరోనెల్లూరు: మాగుంట పార్వతమ్మ మృతి తీవ్రంగా కలిసి వేసిందని , పార్థివ దేహాన్ని సందర్శించి డిసిసి అధ్యక్షుడు చేవూరు దేవకుమార్రెడ్డినివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ కుటుంబంగా రాజకీయ ప్రసానం మొదలుపెట్టిన మాగుంట కుటుంబం అనేక దశాబ్దాలుగా ప్రజల అభ్యున్నతికి పాటుబడినారన్నారు. తనతో ఎప్పుడు మాట్లాడినా కాంగ్రెస్ తిరిగి పుంజు కోవాలని ఎప్పుడూ ఆకాంక్షించేదని గుర్తుచేసుకున్నారు. పార్వతక్క ఎంపీగా ఎమ్మెల్యేగా బాధ్యతా యుతంగా సేవలందించారని గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో షేక్ ఫయాజ్, శ్రీనివాస్ రెడ్డి, మోహన్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాకానికి తులసీరామ్ యాదవ్అభినందనలు

విశాలాంధ్ర -మనుబోలు :జిల్లా వైసీపీ అధ్యక్ష పదవి కాకాని నియమించడంతో మనుబోలు మండలంలోని జట్లకొండూరం ఉప సర్పంచ్ తులసిరామ్ యాదవ్ అభినందనలు తెలిపారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నకి ఉమ్మడి నెల్లూరు జిల్లా లోని 10 నియోజకవర్గాలతో పాటు కందుకూరు నియోజకవర్గం కలిపి 11 నియోజకవర్గాలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ కాకాని గోవర్ధన్ రెడ్డిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పదవి జగన్ అన్న ఇచ్చినందుకు, జట్లకొండూరు పంచాయితీ వైస్ ప్రసెడెంట్ ఆవుల తులసి రామ్ యాదవ్, స్కూల్ కమిటీ కోప్షన్ సభ్యులు ఆవుల జగదీష్ యాదవ్ ఆధ్వర్యంలో అరుంధతి వాడ గ్రామం లోని నాయకులతో కాకాణి అన్నని శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

నిబంధనలకు విరుద్ధ కట్టడాలను నిర్మాణస్థాయిలోనే ఆపేయండి - కమిషనర్ సూర్యతేజ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నగర పాలకసంస్థపట్టణప్రణాళికా విభాగం నిర్దేశించిన అనుమతులను ఉల్లంఘిస్తూ జరిగే నిర్మాణాలను ప్రారంభ స్థాయిలోనే ఆపేయాలని కమిషనర్ సూర్యతేజ అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక మాగుంటలేఅవుట్, ముత్యాల పాలెం తదితర ప్రాంతాల్లో కమిషనర్ గురువారం పర్యటించారు.ఈ సందర్భంగా ఒక భవన నిర్మాణాన్ని కమిషనర్ పరిశీలించి నిర్మాణ అనుమతులను తనిఖీ చేశారు.అనుమతుల మేరకునిర్మాణపనులుజరుగుతున్నాయా అని కమిషనర్ విచారించి, సిబ్బందితో కొలతలు వేయించారు. అనంతరం పట్టణ ప్రణాళికవిభాగం అధికారులు, సచివాలయ వార్డు ప్లానింగ్ కార్యదర్శులతో మాట్లాడుతూ అనుమతుల మేరకు మాత్రమే నిర్మాణాలు జరిగేలా క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని సూచించారు. నిర్మాణంలోనిబంధనలు ఉల్లంఘించిన వారి వివరాలను కార్యాలయంలో అందజేసి, వారందరికీ నోటీసులు జారీచేయాలని ఆదేశించారు. ముత్యాలపాలెం ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకును కమిషనర్ సందర్శించి తాగునీటి నాణ్య తనుతనిఖీచేశారు. క్రమంతప్పకుండా తాగునీటి నాణ్యతను పరిశీలించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం మాగుంటలేఅవుట్‌లోని కృష్ణపట్నం పోర్టు నిర్వహణలోని పార్కును సందర్శించి వసతులను పరిశీలించారు. పార్కు పరిసరాల్లో పారిశుధ్యనిర్వహణ పనులను ప్రతిరోజూ చేపట్టాలని శానిటేషన్వారిని కమిషనర్ ఆదేశించారు.

ప్రజాసమస్యలపై పోరాటం చేద్దాం :తిరిగిఅధికారాన్ని చేజిక్కించుకుందాం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ప్రజా సమస్యలపై పోరాటం చేసి తిరిగి అధికారాన్ని చేజిక్కించుకుందామని నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పిలుపు నిచ్చారు. నెల్లూరు రాంజీనగర్లోని తన కార్యాలయంలో నెల్లూరు నగర నియోజకవర్గఇన్చార్జ్,ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్రెడ్డి అందుబాటులో ఉన్న నగర నియోజకవర్గ కార్పొరేటర్లు కలిసి స్థానిక సమస్యల గురించి చర్చించారు..ఈ సమావేశానికి 46వ డివిజన్ కార్పొరేటర్ వేలూరు మహేష్, 13వ డివిజన్ కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున,42వ డివిజన్ కార్పొరేటర్ కరిముల్లా, 45వ డివిజన్ ఇంచార్జ్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి 8వ డివిజన్ కార్పొరేటర్ కామాక్షి దేవి,50వ డివిజన్ కార్పొరేటర్ గుంజి జయలక్ష్మి,తదితరులు కలిశారు. నెల్లూరు నగర నియోజకవర్గానికి సంబంధించి పార్టీ బలోపేతంపై పర్వతరెడ్డి చంద్రశేఖర్రెడ్డితో కలిసివారు చర్చించారు.కార్పొరేటర్లు వారివారి డివిజన్‌లలో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్య ఉన్న వాటి పరిష్కార దిశగా పోరాటం సాగించాలని నిర్ణయించారు. అలాగే కార్యకర్తలకు కూడా ఎలాంటి కష్టం వచ్చినా పార్టీ అండగా ఉంటుందన్న భరోసా కల్పించాలని సూచించారు. ఈ ఐదు సంవత్సరాలు కష్టపడి పనిచేస్తే కచ్చితంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మరలా అధికారంలోకి రావడం ఖాయమని తెలిపారు.

టీడీపీ కూటమి మంచి ప్రభుత్వం ..ఎమ్మెల్యే ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు మున్సిపాలిటీ 7వ వార్డు, విక్కిరాలపేట రోడ్డులో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. తిరుమల కొండపై కల్తీనెయ్యి వ్యవహారంలో స్థానిక వైసిపి ఇన్చార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. టీటీడీ ఆచారాలు, భక్తుల నమ్మకాలతో ఆటలాడొద్దని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, టీటీడీ వ్యవస్థను గాడిలో పెట్టి, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నామని నాగేశ్వరరావు చెప్పారు.పట్టణంలో కార్యక్రమానికి ముందుగా సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదురు విక్కిరాలపేటరోడ్డులో ఎమ్మెల్యే నాగేశ్వరరావుకి ముస్లింసోదరుల ఆధ్వర్యంలో ఆత్మీయ స్వాగతం పలికారు. అక్కడి నుంచి మసీదు వరకు, రోడ్డుకిరువైపులా షాపులు, ఇళ్లకు వెళ్లి... ఈ వందరోజుల్లో జరిగిన ప్రగతిని ప్రజలకు వివరిస్తూ ఎమ్మెల్యే కరపత్రాలు అందజేశారు.ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ కందుకూరులో 150 మందికి ఇళ్ళు రద్దు చేశారని, వారిలో అర్హులకు మళ్ళీ ఇళ్ల కేటాయించే అంశాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను ఎమ్మెల్యే పరిశీలించారు.ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మాజీ అధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీనివాసరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, ఉపాధ్యక్షుడు వడ్డెళ్ళ రవిచంద్ర, 7వ వార్డు టిడిపి అధ్యక్షుడు గౌస్ బాషా పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల సంక్షేమానికి కృషి : ప్రశాంతిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : పరిసరాలనుపరిశుభ్రంగాఉంచి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే పారిశుధ్య కార్మికుల సేవలు అమూల్యమైనవని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. స్వక్షత హిసేవ కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య కారికుల ఆరోగ్య పరిరక్షణకై కోవూరులో మెడికల్ క్యాంప్‌ను నిర్వహించారు. కరోనా విపత్తు సమయంలో సాధారణ ప్రజలు బయట తిరగడానికి భయపడే పరిస్థితులలో ప్రాణాలుపణంగా పెట్టి శానిటేషన్ పనులుచేసిన పారిశుధ్య కార్మికులుసేవలు అభినందనీయమన్నారు. నిత్యం అపరిశుభ్రవాతావరణంలో పనిచేసే పారిశుధ్యకార్మికులు బ్యాక్టీరియా, వైరస్‌ల కారణంగా వ్యాధులబారినపడుతుంటారనివిధినిర్వహణ సమయంలో మాస్కులు గ్లౌజులు లాంటివి వాడుతూఆరోగ్యపరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దుర్వాసన భరిస్తూమనం వీధుల్లోపడేసే చెత్తా చెదార మంతాఎత్తి ఊరికి దూరంగా పారేసే పారిశుధ్య కార్మికులకు వైద్య అవసరాల కోసం జిల్లా కలెక్టర్ తోమాట్లాడి ఆయుష్మాన్భారత్ హెల్త్ కార్డులు మంజూరు చేసేలా కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ పరంగా పారిశుధ్య కార్మికులకు అందాల్సిన సౌకర్యాల విషయంలో ప్రత్యేక చొరవ తీసుకొని శానిటేషన్ వర్కర్స్ సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. స్వక్షత హి సేవ కార్యక్రమంలో భాగంగానే కాకుండా పారిశుధ్య కార్మికులు వారికుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణకోసం ప్రతి మూడు నెలలకు ఒక సరైన మెడికల్ క్యాంప్ నిర్వహించ వలసిందిగా అధి, కారులను కోరుకుంటున్నాను. కాన్సర్ రహిత కార్యక్రమంలో కోవూరు నియోజకవర్గంలో విపిఆర్ ఫౌం డేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రాథమిక దశలో గుర్తిస్తే క్యాన్సర్ వ్యాధిని నయం చేసుకోవచ్చన్నారు. 35సంవత్సరాలు పైబడ్డ మహిళలు తప్పనిసరిగా క్యాన్సర్ స్క్రీనింగ్ చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు.క్యాన్సర్ వున్నట్టు నిర్ధారణఅయితే తిరుపతిలోని స్విమ్స్ హాస్పిటల్‌లో టిటిడి వారి ప్రాణదానట్రస్ట్ ద్వారా ఉచితంగా వైద్య సదుపాయాలు పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీహరి, కోవూరు జెడ్పిటిసి తుమ్మల పార్వతి, టిడిపి కోవూరు మండల అధ్యక్షులు ఇంతా మల్లారెడ్డి,మైనారిటి నేత షేక్ జమీర్,టీడీపీ జనసేన బిజెపినాయకులుపాల్గొన్నారు.

వరద బాధితులకు టీ.ఆర్.ఆర్.ప్రభుత్వ డిగ్రీ కళాశాల 1,23,060 విరాళం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : స్థానిక టి.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల(స్వయం ప్రతిపత్తి)కు చెందిన ప్రిన్సిపాల్, విజయవాడ, గుంటూరు, ఉత్తరాంధ్ర వరద బాధితుల సహాయార్థం విరాళాలు సేకరించి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావును కలిసి, ఆ విరాళాన్ని ముఖ్యమంత్రి సహాయ నిధికి అందజేశారు. కళాశాలలో సేవలందిస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది ఒకరోజు వేతనమైన రూ.1,10,987, అదేవిధంగా కళాశాలలోని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వాలంటీర్లు కళాశాల విద్యార్థులలు, కందుకూరు పుర ప్రజల నుంచి రూ.12,073 సేకరించారు. ఈ విధంగా కళాశాల సిబ్బంది, ఎన్ఎస్ఎస్ తరఫున కళాశాల రూ.1,23,060 సీఎం సహాయనిధి కోసం శాసనసభ్యులకు అందించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రవికుమార్, ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.రాజ గోపాల్ బాబు, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్లు కోటపాటి నరేష్ రాజా, షేక్ షానాజ్ బేగం, లైబ్రేరియన్ గడ్డం బ్రహ్మయ్య పాల్గొన్నారు.

మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో వాటర్ ప్లాంట్ మరమ్మతులు

విశాలాంధ్ర-కావలి : కావలి వైకుంఠపురం మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో గత 6నెలలుగా వాటర్ ప్లాంట్ మరమ్మత్తులకు గురైంది. పాఠశాల చైర్మన్ మేఘమాల, సభ్యులు సత్యనారాయణ మొదలైన వారు,ఆ వార్డులోగల విద్యావేత్త,సామజిక స్పృహ కల, శ్రీ మల్లి రాము అనే దాతను సంప్రదించగా వారు తన స్వంత నిధులు రూ. 20,000 రిపేరు చేసేందుకు అంగీకరించారు. ఆ సొమ్మును యాజమాన్య కమిటీ చైర్మన్, పాఠశాల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు సమక్షంలో వాటర్ ప్లాంట్ మెకానిక్ శివారెడ్డికి అందచేశారు. పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యాకమిటి సభ్యులు, తల్లిదండ్రులు శ్రీ మల్లి రాము కృతజ్ఞతలు తెలియ చేశారు.

నేడు మామిడిపూడికి సోమిరెడ్డి రాక

విశాలాంధ్ర-ముత్తుకూరు : సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి శుక్రవారం మండలంలోని మాడిపాడి పంచాయతీకి వస్తున్నట్టు శాసనసభ్యుల కార్యాలయం గురువారం ఒక ప్రకటన విడుదల చేసింది. ప్రభుత్వ ఏర్పాటై వంద రోజులు అయిన సందర్భంగా ఆయన పాల్గొంటారని స్థానిక నాయకులు తెలిపారు.

మంత్రి కందుల దుర్గేష్‌ను కలిసిన బిజెపి నేతలు

విశాలాంధ్ర-కావలి: భారతీయ జనతా పార్టీ కావలి పట్టణ అధ్యక్షులు కుట్టు బోయిన బ్రహ్మానందం ఆధ్వర్యంలో గురువారం నాడు కావలి పట్టణంలోని జనసేన కార్యాలయానికి విచ్చేసిన పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ గారిని మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందించి, దుశ్శాలువతో సన్మానించారు.కావలి నియోజకవర్గం లోని తుమ్మలపెంటను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని భారతీయ జనతా పార్టీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో కావలి అసెంబ్లీ కన్వీనర్ సివిసి సత్యం, పట్టణ ప్రధాన కార్యదర్శి మందా కిరణ్ కుమార్, కూరాకుల సవింద్ర, ఉపాధ్యక్షులు సుందర శెట్టి సుజి, బెల్లంకొండ మాల్యాద్రి , దేవాండ్ల రాకేష్ ,మేదరమెట్ల మణిదీప్ పాల్గొన్నారు.

జర్నలిస్టుపై దాడి అమానుషం

విశాలాంధ్ర-కావలి : కావలి జర్నలిస్టు శ్రావణపై దాడి చేయటం అమానుషం దాడి తీవ్రంగా ఖండిస్తున్నామని రైతు సంఘం జిల్లా నాయకులు బలిజేపల్లి వేంకటేశ్వర్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అద్యక్షులు దమ్ము దర్గాబాబు అన్నారు. కావలి నుండి బైక్ పై అన్నవరం గ్రామానికి వెళుతున్న శ్రావణపై టౌన్ బయట కాపుకసి కొందరు వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. తీవ్రంగా గాయపడిన శ్రావణ కావలి అల్లరి మూకలు పెట్రేగిపోతున్నారు. ప్రభుత్వం పాలకులు ఇలాంటి ఘటనలు పునరవృత్తం కాకుండ చూడాలని వారు కోరారు.

స్వామి డిక్లరేషన్‌లో సంతకంచేస్తానుఅని జగన్ బహిరంగంగా ప్రకటన చేయాలి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : అలిపిరిమెట్లెక్కేముందుజగన్మోహన్ రెడ్డి స్వామివారి డిక్లరేషన్ లో సంతకం చేస్తాను అని బహిరంగ ప్రకటన చేయాలి. లేకుంటే అలిపిరి దగ్గరనే సనాతన ధర్మపరి రక్షణజెఏసి ఆధ్వ ర్యంలో అడ్డుకుంటాం అని సింహపురి ధార్మిక సంస్థ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్ ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్ జగన్మోహన్రెడ్డిని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమల లడ్డు వ్యవహారంలో జరిగిన కల్తీ నెయ్యి వ్యవహారాన్ని రాజకీయంగా దృష్టి మళ్లించి ప్రజల మధ్య, మతాల మధ్య వివాదాలు రెచ్చగొట్టేందుకు జగన్మోహన్ రెడ్డి28వ తారీఖు న వెంకటేశ్వర స్వామిని కాలి నడకన వెళ్లి దర్శించుకుంటాను అని ప్రకటించడం జరిగింది.జగన్మోహన్ రెడ్డి వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడాన్ని మేము స్వాగతిస్తున్నాం. ఎవరికైనా వెంకటేశ్వర స్వామి మీద భక్తి విశ్వాసాలు ఉంటే ఏ మతం వారైనా స్వామివారిని దర్శించుకోవచ్చు.అయితేఇతర మతస్తులు వారు ఎంతటి వారైనా వెంకటేశ్వర స్వామి వారిఆగమ నియమాల ప్రకారం స్వామివారిదేవస్థానంలోఉన్నటువంటి డిక్లరేషన్ పుస్తకంలో నాకుస్వామివారిమీదనమ్మకం, విశ్వాసం ఉంది అందుకే నేను స్వామి వారినిదర్శించుకుంటున్నాను అని సంతకంచేసిన తర్వాతే దర్శనం చేసుకోవాలని ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్ డిమాండ్ చేశారు.అయితే క్రిస్టియన్ అయిన జగన్ సీఎంగా ఉన్నప్పుడు సైతం స్వామిదర్శనానికి వచ్చినప్పుడు డిక్లరేషన్‌లో సంతకం చేయలేదన్నారు.

కాకాణికి అభినందనల వెల్లువ

విశాలాంధ్ర-ముత్తుకూరు :మాజీ మంత్రి, సర్వేపల్లి మాజీ శాసనసభ్యులు కాకాని గోవర్ధన్ రెడ్డికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పార్టీ జిల్లా అధ్యక్షులుగా నియమించింది.ఈ మేరకు సర్వేపల్లి నియోజకవర్గంలోని పలువు మండలాలకు చెందిన పార్టీ కన్వీనర్లు, మండల స్థాయి, గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు గోవర్ధన్ రెడ్డిని తన నివాసం వద్ద కలిసి అభినందనలు తెలియజేస్తున్నారు. పోలం రాజు గుంటకు చెందిన సర్పంచ్ దువ్వూరు హారతి, భర్త దువ్వూరు కోదండరామిరెడ్డి లు మండల పార్టీ కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిని కలిసి ఆయనను అభినందించారు. అలాగే బ్రహ్మదేవన్‌కు చెందిన వైసిపి నాయకులు మస్తాన్, బషీర్, జమీల్, సుబ్రహ్మణ్యం, జడ్పిటిసి సభ్యులు బందెల వెంకటరమణయ్య లు కూడా మాజీ మంత్రిని కలిసి అభినందించారు. అలాగే పిడత పోలూరు పంచాయతీకి చెందిన నాయకులు మండల పరిషత్ ఉపాధ్యక్షులు పోలిరెడ్డి చిన్నపరెడ్డి పంచాయతీ నాయకులతో కలిసి మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి అభినందించారు. అలాగే నేలటూరుకు చెందిన వైసిపి నాయకులు స్వీపారెడ్డి రామ్మోహన్ రెడ్డి, స్వీపా రెడ్డి జానకి రామిరెడ్డిఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ భక్తాని కనకయ్య, మాజీ సర్పంచ్ బసవం గారి ఈశ్వరయ్యలు మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిని తన నివాసం వద్ద పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. ఈ సందర్భంగా తనను కలిసిన పార్టీ నాయకులు కార్యకర్తలతో ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడంతో పాటు, అన్ని విధాల అభివృద్ధి సంక్షేమ పథకాలను చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అలాగే గ్రామీణ స్థాయిలలో పార్టీ కార్యకర్తలకు స్థానిక నాయకులు అండగా ఉండాలని, వారికి ధైర్యం చెప్పాల్సిన అవసరం కూడా స్థానిక నాయకులు పైనే ఉందని, ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి స్థానిక ప్రజలకు వివరించాల్సి ఉంటుందన్నారు. అధికారంలో లేనంత మాత్రాన ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రతి కార్యకర్తకు తాను అండగా ఉంటానని ఆయన వారికి భరోసా కల్పించారు.